ఈనాడు : Eenadu T...
epaper.eenadu.net

...శారు.
...కులు
...ాగన్న,
...న్నారు.



కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

అభివృద్ధి పనులను ...
అదనపు కలెక్టర్ కుమ...
కుర్తి పుర అధ్యక్షుడు ...
కలిసి సోమవారం ...

# పరిసరాల శుభ్రతతోనే ఆరోగ్యం

**కొల్లాపూర్ పట్టణం, న్యూస్‌టుడే :** పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యంగా ఉంటారని కళాశాల ప్రధానాచార్యులు రామరాజుయాదవ్ అన్నారు. సోమవారం పట్టణంలోని డిగ్రీ కళాశాల ఆవరణలో స్వచ్ఛత సేవ కార్యక్రమం ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటితో పాటు కళాశాలల చుట్టు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కళాశాల చుట్టు ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. మొక్కలకు పాదులు తీసి నీళ్ల పోసి పెంచాలని విద్యార్థులకు సూచించారు. అప్పుడే పరిసరాలు అహ్లాదకరంగా ఉంటుందన్నారు. విద్యార్థులు విద్యతో పాటు సేవాభావం పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ అఫిసర్ కురుమయ్య, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది, వాలంటీర్స్ తదితరుల పాల్గొన్నారు.

# కొల్లాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛత సేవా పరిశుభ్రత కార్యక్రమం




జనం న్యూస్ 26 సెప్టెంబర్ (కొల్లాపూర్ నియోజక వర్గం ప్రతినిధి):–కొల్లాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛత సేవ పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు డిగ్రీ కాలేజీ ఆవరణంలో పిచ్చి ముక్కు మొక్కలను తొలగించుట చెత్త చెదారం తొలగించి పరిశుభ్రత చేయుట చెట్లకు పాదులు తీయడం చెట్లకు నీళ్లు పోయటం కాలేజీ చుట్టూ పరిసరాలు శుభ్రం చేయడం కాలేజీ పరిసరాలను అందంగా తీర్చిదిద్దడం వంటి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఇటిక్యాల రామరాజు మాట్లాడుతూ కాలేజీ చుట్టూ పిచ్చి మొక్కలు తొలగించి చెట్ల చుట్టూ పాదులు తీసి నీళ్లు పోసిన కాలేజీకి అందంగా తీర్చిన విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో సేవా భావం అలవర్చుకోవాలని దేశభక్తి ఉండి ఇతరులకు సహాయ సహకారాలు అందించడంతో నవ సమాజాన్ని నిర్మించడంలో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని ప్రిన్సిపల్ ఇటిక్యాల రామరాజు విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు ఎన్.సి.సి విద్యార్థులు ఎన్.సి.సి పిఓ. ఎం కురుమయ్య డిగ్రీ కళాశాల అధ్యాపకులు మరియు నాన్ టీచింగ్ ఉద్యోగులు వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్‌ను నిషేధిద్దాం




కొల్లాపూర్: స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగం గా శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్లాస్టిక్‌ను నిషేధించాలంటూ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలో ర్యాలీగా తిరుగుతూ ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి కలిగే నష్టాలను వివరించారు. మనుషులతో పాటు, జంతుజాలానికి ప్లాస్టిక్ వ్యర్థాల కారణంగా సంక్రమిస్తున్న రోగాలు, వ్యాధుల గూర్చి అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రామరాజుయాదవ్, ఎన్‌ఎస్‌ఎస్ పీఓ కురుమయ్య, కళాశాల అధ్యాపకులు ఉన్నారు.




# విద్యార్థులు సామాజిక సేవ భావాన్ని కలిగి ఉండాలి

## ▸▸ ప్రిన్సిపల్ రామరాజు యాదవ్

**మన తెలంగాణ/కొల్లాపూర్:** విద్యార్థులు సామాజిక సేవ భావాన్ని కలిగి ఉండాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రామారాజు యాదవ్ అన్నారు. ఆదివారం జాతీయ సేవ పథకం దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశపురో అభివృద్ధి చెందాలంటే యువకులు విద్యార్థులు సంఘ సేవలో పాలు పంచుకోవాలని అన్నారు. ఒక్క మనిషి మరొక మనిషికి సహకరించడం మానవత లక్షణం అని విద్యార్థులందరూ సామాజిక సేవ భావాన్ని కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఉదయ్‌కుమార్ , ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆర్గనైజర్ కురుమయ్యలతో పాటు కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.